BRILLIANT SERIES


WORLD TOP ORDER ASTROLOGER

మహా మహోపాధ్యాయ, శైవ శాక్తేయ హోమక్రతు బ్రహ్మ, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి
పండిత **ములుగు రామలింగేశ్వర వర ప్రసాదు సిద్ధాంతి**

శ్రీ జయనామ సంవత్సర

# శుభతిథి

# గంటల పంచాంగము

**2014**  **2015**

www.mulugu.com

శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

ప్రతులకు :

## వి.జి.యస్. పబ్లిషర్స్

# 5-6-59/3, ఫస్ట్ ఫ్లోర్, తమ్మిన కృష్ణ వీధి, సాయిరామ్ థియేటర్ వెనుక,
విజయవాడ - 520 009, ఫోన్ : 2512222, ఫ్యాక్స్ : 2515555.

B.O. : 3-1-399, నింబోలిఅడ్డా, కాచీగూడ, హైదరాబాద్ - 500 027.
ఫోన్ : 040-24650717.

ప్రియమైన పాఠకులకు,

## ములుగు రామలింగేశ్వర వరప్రసాదు నమస్కారములు

మీ అందరి నిజమైన ప్రేమాభిమానాలతో జ్యోతిషశాస్త్రంలో నేను చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. ఈ శాస్త్రం మీద నమ్మకం లేనివాళ్ళు కూడా నమ్మలేని విషయాలు నిజం అయ్యాయి. ఫలించిన జోస్యాల ఘనత, ఈ శాస్త్రాన్ని మనకు అందించిన మహర్షులది. ఫలించని జోస్యాలకు నా పరిజ్ఞాన లోపమే కారణం. **ఉత్తరాఖండ్, ఉత్తరాంచల్‌లో భీభత్స భయానక వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు.( ప్రపంచంలో ఎవ్వరూ ఊహించని ప్రకృతి విలయతాండవానికి వేలాదిమంది ఈ సంఘటనకు బలైపోయారు.), సిరియా రాజధాని డమాస్కస్‌లో నరమేధం శవాల గుట్టలు. ( సిరియా సైన్యం జరిపిన విషవాయువు దాడుల్లో ఎంతోమంది ప్రాణాలు వదిలారు.) అమెరికా ఆర్థిక వ్యవస్థ ఈ సంవత్సరం కూడా బాగుపడే సూచనలు లేవు. మరింత కష్టాలు. (ప్రస్తుత అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం. లక్షల కొలది ఉద్యోగులు రోడ్డున పడ్డారు.) గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడి గ్రహస్థితి బాగుంది. (ప్రధాని అభ్యర్థిగా బి.జె.పి ప్రకటించింది. – గుజరాత్ ఎన్నికల్లో మళ్ళీ గెలిచారు.) మహానగరాలలో విధ్వంసాలు, రోదసీలో ఇస్రో మువ్వన్నెల విజయాలు వంటి సంఘటనల గురించి వార్త పంచాంగంలోను, శుభతిథి గంటల పంచాంగంలోను స్పష్టంగా వ్రాశాను.** ఈ వ్యాసం వ్రాస్తున్న సమయానికి నూటికి 95% జ్యోతిష శాస్త్ర ఫలితాలు నిజమయ్యాయి. తప్పిన జోస్యాలు కూడా ఉన్నాయి. వీలయినంత వరకు ప్రతి సంవత్సరం మీకు ఉపయోగపడే అంశాలు, వ్యాసాలు, నివారణోపాయాలు నా పరిజ్ఞానం సహకరించిన మేరకు తెలియజేస్తున్నాను. రుద్రాక్షల విషయమై వాటి మహత్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి గత అయిదు సంవత్సరాలుగా తెలియజేస్తున్న విషయం మీకు విదితమే. స్వచ్ఛమైన రుద్రాక్షలు ధరించడం వల్లనే ఉపయోగం ఉంటుంది. మీ జ్యోతిష శాస్త్రపరమైన సందేహాలకు, కచ్చితమైన జాతక చక్రానికి, నిర్మొహమాటమైన జ్యోతిష ఫలితాలకు, శుభప్రదమైన కంకణాల గురించి తెలుసుకొనడానికి **శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయం** ద్వారా తెలియజేయగలను. అందరి సమస్యలు పరిష్కరించగల సామర్థ్యం, అందరికీ సలహాలు చెప్పగల పరిజ్ఞానము, మహిమ గల వస్తువులు నా దగ్గర లేవు. అనువంశిక పరిజ్ఞానముతో నాకు తోచిన పరిధిలో, భగవంతుడు అనుగ్రహించిన మేరకు, నా పరిజ్ఞానం సహకరించిన మేరకు నిజాయితీగా శాస్త్రకారునిగా నా సేవలు అందించగలను. నేను చెప్పిన ఫలితాలు మీ ముందు ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా నేను వ్రాసినవి, చెప్పినవి ఏ మేరకు ఫలించాయో మీకు తెలుసు. ముఖస్తుతి జ్యోతిష ఫలితాలు చెప్పడం మొదటినుండీ నా విధానానికి వ్యతిరేకం. ఇతరులకు నచ్చినా నచ్చకపోయినా స్పష్టంగా చెప్పడం నా విధానం. అదే విధానంలో ఈ సంవత్సరం పంచాంగంలో కొన్ని విషయాలు వివరించాను. ఈ జయనామ సంవత్సరం మీకు అన్ని విధాలా బాగుండాలని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను. మీ అందరి ఉపయోగార్థం రాహు–కేతువులు–సమస్త ప్రభావాలు, అంగారకుడు, శుక్రుడు పుస్తకాలు విడుదల చేశాను. నా రచనలను (బాగుంటే) ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

అస్మత్ గురు పితామహులు, పితామహి, **(కీ.శే. తాతగారు శివశ్రీ ములుగు నాగలింగయ్య** గారు, వారి ధర్మపత్ని మా బామ్మగారు **భ్రమరాంబ** గార్లు) దయా విశేషంతో సంప్రాప్తించిన పరిజ్ఞానముతో జ్యోతిష శాస్త్ర సేవ చేసుకుంటున్నానని ఈ సందర్భంగా మీ అందరి సమక్షంలో పునశ్చరణ చేయుచున్నాను.

**ముఖ్య గమనిక :** (సిజేరియన్ ముహూర్తాలు, కోడిపందాలకు, గుర్రపు పందాలకు, లాటరీలకు, పేకాట, పులిజూదం వంటి విషయాలకు జ్యోతిష శాస్త్ర సలహాలు చెప్పలేను – దయ ఉంచి అడగద్దు.)

**ఈ జయనామ సంవత్సర పంచాంగాన్ని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి దివ్య పాదారవిందములకు సమర్పిస్తున్నాను.**

**జన విధేయుడు**

**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి.**

శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి

**శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి దివ్య పాదారవిందములకు సమర్పణ**


## ఇందులో........

0 దైవప్రార్థనలు 4
0 శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్ 6
0 శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి 13
0 ద్వాదశ రాశులవారికి యోగించే దశలు - యోగించని దశలు 19
0 ప్రతిరోజు రాశిచక్రాలు 46
0 రాశి ఫలితాలు - స్త్రీలకు ప్రత్యేక రాశి ఫలితాలు 86
0 పంచాంగము (2013-2014) 163
0 శ్రీ విజయనామ సంవత్సరమునందు ముఖ్యమైన పండుగలు 204
0 దినచర్య 207
0 ప్రయాణమునకు ఆనందాది యోగములు 223
0 గౌరీ పంచాంగము 224
0 జనన మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు 225
0 నక్షత్ర జనన ఫలితాలు 225
0 దిక్కులు, దిక్పాలురు, వారి వివరములు 227
0 సర్పగండము 228
0 నామనక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము 232
0 శ్రీ విజయనామ సంవత్సర కర్తరీ నిర్ణయం 233
0 సరస్వతీ నదీ పుష్కరాలు 234
0 శ్రీ విజయనామ సంవత్సర గ్రహణములు 235
0 శుభప్రద కంకణాలు - శక్తివంతమైనవి 236
0 శ్రీ విజయనామ సంవత్సర శుభ ముహూర్తాలు 237
0 నవనాయక ఫలితములు 242
0 ఆర్థిక, విదేశీ వ్యవహారాలకు శుభసమయాలు 246
0 నవగ్రహ సంచార భాష్యాలు (2013-2014) 253

# నవగ్రహ స్తోత్రములు

**అందరూ పఠించదగినది - మంచి జరుగుతుంది.**
**ప్రయత్నించండి. సంఖ్యను శక్తి మేరకు నిర్ణయించుకోండి.**

| | | |
|---|---|---|
| **నవగ్రహములు** | **శ్లో॥** | ఆదిత్యాయ చ సోమాయ, మంగళాయ బుధాయ చ ।<br>గురు, శుక్ర, శనిభ్యశ్చ, రాహవే కేతవే నమః ॥ |
| **శ్రీ సూర్యగ్రహము** | **శ్లో॥** | జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిం।<br>తమో ఉ రిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥ |
| **శ్రీ చంద్రగ్రహము** | **శ్లో॥** | దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సముద్భవం ।<br>నమామి శశినం సోమం। శంభో ర్మకుట భూషణమ్ ॥ |
| **శ్రీ అంగారకగ్రహము** | **శ్లో॥** | ధరణీ గర్భ సంభూతం। విద్యుత్కాంతి సమప్రభం ।<br>కుమారం శక్తి హస్తం। తం మంగళం ప్రణమామ్యహమ్ ॥ |
| **శ్రీ బుధగ్రహము** | **శ్లో॥** | ప్రియంగు కలికాశ్యామం। రూపేణా ప్రతిమం బుధం ।<br>సౌమ్యం సౌమ్య గుణోపేతం। తం బుధం ప్రణమామ్యహమ్॥ |
| **శ్రీ గురుగ్రహము** | **శ్లో॥** | దేవానాంచ ఋషీణాంచ। గురుం కాంచన సన్నిభం ।<br>బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిమ్॥ |
| **శ్రీ శుక్రగ్రహము** | **శ్లో॥** | హిమకుంద మృణాళాభం। దైత్యానాం పరమం గురుం ॥<br>సర్వశాస్త్ర ప్రవక్తారం। భార్గవం ప్రణమామ్యహమ్ ॥ |
| **శ్రీ శనిగ్రహము** | **శ్లో॥** | నీలాంజన సమాభాసం। రవి పుత్రం యమాగ్రజం।<br>ఛాయామార్తాండ సంభూతం। తం నమామి శనైశ్చరమ్॥ |
| **శ్రీ రాహుగ్రహము** | **శ్లో॥** | అర్ధకాయం మహావీరం। చంద్రాదిత్య విమర్దనం।<br>సింహికాగర్భ సంభూతం। తం రాహుం ప్రణమామ్యహమ్॥ |
| **శ్రీ కేతుగ్రహము** | **శ్లో॥** | ఫలాశ పుష్ప సంకాశం। తారకా గ్రహమస్తకం।<br>రౌద్రం రౌద్రాత్మకం ఘోరం। తం కేతుం ప్రణమామ్యహమ్॥ |



# సర్వదేవతా ప్రార్థన

## శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే।

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభూజం॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్॥

# శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్

1) కమలాకుచచూచుక కుంకుమతో
నియతారుణితాతుల నీలతనో ।
కమలాయతలోచన లోకపతే
విజయీభవ వేంకటశైలపతే ॥

2) సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిలదైవత మౌళిమణే ।
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృషశైలపతే ॥

3) అతివేలతయా తవ దుర్విషహై
రనువేలకృతై రపరాధశతైః।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే ॥

4) అధివేంకటశైల ముదారమతే
ర్జనతాభిమతాధిక దాన రతాత్ ।
పరదేవతయా గదితా న్నిగమైః
కమలాదయితా న్న పరం కలయే ॥

5) కలవేణురవావశగోపవధూ
శతకోటి వృతాత్స్మర కోటి సమాత్ ।
ప్రతివల్లవికాభిమతాత్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే ॥

6) అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే ।
రఘునాయక రామరమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే ॥


7) అవనీతనయా కమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహమ్ ।
రజనీచర రాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ॥

8) సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుకాయ మమోఘశరమ్।
అపహాయ రఘూద్వహమన్యమహం
నకథంచన కంచన జాతు భజే ॥

9) వినా వేంకటేశం న నాథో ననాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి ।
హరే ! వేంకటేశ ! ప్రసీద ప్రసీద !
ప్రియం వేంకటేశ ! ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥

10) అహం దూరతస్తే పదాంభోజయుగ్మ
ప్రణామేచ్ఛయాఽఽగత్య సేవాం కరోమి।
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో ! వేంకటేశ ।

11) అజ్ఞానినా మయా దోషా-నశేషా న్విహితాన్ హరే!
క్షమస్వ త్వం క్షమస్వ త్వం - శేషశైల శిఖామణే॥



మన ఆంధ్రదేశంలో అరసవెల్లిలో శ్రీ సూర్యనారాయణ స్వామివారి దేవాలయం ఉన్నది.

## శ్రీ సరస్వతీ దేవి ప్రార్థన

శ్లో॥ సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ।
పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ
నిత్యం పద్మాలయాం దేవీ సా మాం పాతు
సరస్వతీ భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహా ॥

## శ్రీ సరస్వతీ స్తోత్రం

యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితా ।
యా వీణా వరదండ మండితకరా యాశ్వేతపద్మసనా ।
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైస్సదా పూజితా ।
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటికమణినిభై రక్షమాలాన్దధానా ।
హస్తేనైకేన పద్మం సితమపి చ శుకం పుస్తకం చాపరేణ ।
భాసా కుందేందు శంఖస్ఫటిక మణి నిభా భాసమానా సమానా ।
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా ॥

సురాసురైస్సేవిత పాదపంకజాకరే విరాజత్కమనీయ పుస్తకా ।
విరించి పత్నీ కమలాసన స్థితా సరస్వతీ నృత్యతు వాచిమేసదా ॥

సరస్వతీ సరసిజ కేసర ప్రభా తపస్వినీ సితకమలాసన ప్రియా ।
ఘనస్తనీ కమల విలోల లోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ ॥

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥

సరస్వతి నమస్తుభ్యం సర్వదేవి నమో నమః ।
శాంతిరూపే శశిధరే సర్వయోగే నమో నమః ॥

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః ।
విద్యాధరే విశాలాక్షి శుద్ధజ్ఞానే నమో నమః ॥

శుద్ధస్ఫటిక రూపాయై సూక్ష్మరూపే నమో నమః ।
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వ సిద్ధ్యై నమో నమః ॥

ముక్తాలంకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః ।
మూలమంత్ర స్వరూపాయై మూలశక్త్యై నమో నమః ॥

మనోన్మని మహాభోగే వాగీశ్వరీ నమో నమః ।
వాగ్మ్యై వరద హస్తాయై వరదాయై నమో నమః ॥

వేదాయై వేదరూపాయై వేదాంతాయై నమో నమః ।
గుణదోష వివర్జిన్యై గుణదీప్త్యై నమో నమః ॥

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః ।
సంపన్నాయై కుమార్యైచ సర్వజ్ఞేతే నమో నమః ॥

యోగానార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః ।
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః ॥

అర్ధచంద్ర జటాధారి చంద్రబింబే నమో నమః ।
చంద్రాదిత్య జటాధారి చంద్రబింబే నమో నమః ॥

అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః ।
అణిమాద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః ॥

జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః ।
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః ॥

పద్మదా పద్మవంశా చ పద్మరూపే నమో నమః ।
పరమేష్ఠ్యై పరమూర్త్యై నమస్తే పాప నాశినీ ॥

మహాదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః
బ్రహ్మ విష్ణు శివాయైచ బ్రహ్మ నార్యై నమో నమః

కమలాకర పుష్పా చ కామరూపే నమో నమః
కపాలి కర్మదీప్తాయై కర్మదాయై నమో నమః

సాయం ప్రాతః పఠేన్నిత్యం షాణ్మాసాత్సిద్ధిరుచ్యతే ।
చోరవ్యాఘ్ర భయం నాస్తి పఠతాం శృణ్వతామపి ॥

ఇత్థం సరస్వతీ స్తోత్ర మగస్త్యముని వాచకమ్ ।
సర్వసిద్ధి కరం నృణాం సర్వపాప ప్రణాశనమ్ ॥

## శ్రీ వీరభద్రస్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతారం - హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిరభస జ్వాలమాలావృతాంగమ్ ॥
భద్రకాళీ ప్రియాయ శ్రీ వీరభద్రం నమామి ॥
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర

**పండుగలకు, పర్వదినములకు శుభతిథులతో పనిలేదు. పుణ్యక్షేత్రములందు, ఇంటి ఇలవేల్పు కార్యక్రమములకు శుభతిథులను పరిశీలించ నక్కరలేదు. దీపారాధన దైవకార్యాలలో, శుభ కార్యాలలో ముఖ్యమైనది. దీపారాధన ఆరంభానికి సూచన. దీపారాధన సత్‌కర్మకు సాక్షి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట మంచిది. విశేష శుభఫలము.**

**అన్ని దీక్షలకూ మూలమైనది శివదీక్ష.**
**శివదీక్ష స్వీకరించి తరించండి.**



## శ్రీ రుద్ర కవచమ్

*దూర్వాస ఉవాచః*

ప్రణమ్యశిరసాదేవం స్వయంభుం పరమేశ్వరమ్।
ఏకం సర్వగతం దేవం సర్వదేవమయం విభుమ్॥ 1
రుద్రవర్మ ప్రవక్ష్యామి అంగ ప్రాణస్య రక్షయే ।
అహోరాత్రమయం దేవం రక్షార్థం నిర్మితం పురా॥ 2
రుద్రోమే చాగ్రతః పాతు పాశాన్ హరస్తథా।
శిరోమే ఈశ్వరః పాతు లలాటం నీలలోహితః॥ 3
నేత్రయోస్త్ర్యంబకః పాతు ముఖంపాతు మహేశ్వరః।
కర్ణయోః పాతుమే శంభు ర్నాసికాయాం సదాశివః॥ 4
వాగీశః పాతుమే జిహ్వా మోష్ఠా పాతంబికాపతిః
శ్రీకంఠః పాతుమే గ్రీవాం బాహూంశ్చైవ పినాకధృత్॥ 5
హృదయంమే మహాదేవ ఈశ్వరోస్యాత్ స్తనాంతరమ్॥
నాభిం కటిం సవక్షశ్చ పాతు శ్చర్వ ఉమాపతిః॥ 6
బాహుమధ్యాంతరం చైవ సూక్ష్మరూపస్సదాశివః।
సర్వం రక్షతు సర్వేశో గాత్రానిచ యథాక్రమమ్॥ 7

వజ్రశక్తిధరం చైవ పాశాంకుశధరం తథా।
గండశూల ధరం నిత్యం రక్షతు త్రిదశేశ్వరః॥ 8
ప్రస్థానేషు పదే చైవ వృక్షమూలే నదీతటే!
సంధ్యాయాం రాజభవనే విరూపాక్షస్తు పాతుమామ్ ॥ 9
శీతోష్ణాదథ కాలేషు తుహిన ద్రుమకంటకే।
నిర్మాణుష్యే సమేమార్గే త్రాహిమాం వృషభధ్వజ॥ 10
ఇత్యేత ద్రుద్రకవచం పవిత్రం పాపనాశనమ్।
మహాదేవ ప్రసాదేవ దూర్వాసోముని కల్పితమ్॥ 11
మమాఖ్యాతం సమాసేన నభయం విందతిక్వచిత్।
ప్రాప్నోతి పరమారోగ్యం పుణ్యమాయుష్యవర్ధనమ్॥ 12
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్।
కన్యార్థీ లభతే కన్యాం నభయం విందతిక్వచిత్॥ 13
అపుత్రోలభతే పుత్రం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్।
త్రాహిత్రాహి మహాదేవ త్రాహిత్రాహి త్రయీమయ॥ 14
త్రాహిమాం పార్వతీనాథ త్రాహిమాం త్రిపురాంతక।
పాశం ఖట్వాంగదివ్యాస్త్రం త్రిశూలం రుద్రమేవచ॥ 15
నమస్కరోమి దేవేశ త్రాహిమాం జగదీశ్వర।
శత్రుమధ్యే సభామధ్యే గ్రామమధ్యే గృహాంతరే॥ 16
గమనాగమనే చైవ త్రాహిమాం భక్తవత్సల।
త్వంచిత్తం త్వంమానసంచ త్వం బుద్ధిస్త్వం పరాయణమ్॥
కర్మణా మనసాచైవ త్వం బుద్ధిశ్చ యథాసదా।
జ్వరభయం ఛింది సర్వజ్వరభయం ఛింది గ్రహభయం
ఛింది సర్వశత్రూన్నివత్యాపి సర్వవ్యాధి నివారణమ్॥
అస్య రుద్రలోకం సగచ్ఛతి శ్రీ రుద్రలోకం సగచ్ఛత్యోన్నమ ఇతి॥

**సర్వమనోభీష్టములు సిద్ధింప చేయగల ఈ రుద్రకవచం నిత్యము పారాయణ చేసి వర్ధిల్లెదరుగాక. ఇది లోకకళ్యాణార్థం దూర్వాస మహాముని రచించినది.**
**దూర్వాస మహాముని పేరు తలచి వస్త్రదానం చేయండి - మంచిది.**
**కోపాన్ని అదుపులో వుంచుకోండి శక్తి పెరుగుతుంది.**
**- ములుగు సిద్ధాంతి**

# శ్రీ శివ తాండవ స్తుతి



1. జటాటవీ గల జ్జల ప్రవాహ పావితస్థలే।
గలేవలంబ్య లంబితాం భుజంగతుంగ మాలికామ్।
ఢమడ్డమ డ్డమడ్డమ న్నినాదవడ్డమర్వయం
చకార చండతాండవం తనోతు న శ్శివ శ్శివమ్
2. జటాకటాహ సంభ్రమ భ్రమ న్నిలింప నిర్ఝరీ
విలోల వీచివల్లరీ విరాజమాన మూర్ధని।
దగద్ధగద్ధగ జ్జ్వల ల్లలాట పట్టపావకే
కిశోర చంద్రశేఖరే రతిః ప్రతిక్షణం మమ।
3. ధరాధరేంద్ర నందనీ విలాసబంధ బంధుర
స్ఫురద్దృగంత సంతతి ప్రమోద మాన మానసే।
కృపా కటాక్షధోరణీ నిరుద్ధ దుర్ధరాపతి
క్వచి ద్దిగంబరే మనో వినోద మేతు వస్తుని॥
4. జటాభుజంగ పింగళ స్ఫుర త్ఫణామణిప్రభా
కదంబ కుంకుమద్రవ ప్రలిప్త దిగ్వధూముఖే।
మదాంధసింధుర స్ఫురత్త్వగుత్తరీయ మేదురే
మనో వినోద మద్భుతం బిభర్తు భూతభర్తరి॥
5. సహస్రలోచన ప్రభృత్య శేష లేఖ శేఖర
ప్రసూనధూళి ధోరణి విధూసరాంఘ్రి పీఠభూః।
భుజంగ రాజ మాలయా నిబద్ధజాటజూటక
శ్రియై చిరాయ జాయతాం చకోరబంధు శేఖరః॥
6. లలాటచత్వర జ్వలద్ధనంజయ స్ఫులింగ భా
నిపీత పంచసాయకం నమ న్నిలింపనాయకం।
సుధామయూఖ లేఖయా విరాజమాన శేఖరం
మహాకపాలి సంపదే శిరోజటాల మస్తు నః॥
7. కరాలఫాల పట్టికా ధగద్ధగద్ధగజ్జ్వల
ద్ధనుంజయా ధరీకృత ప్రచండ పంచసాయకే।
ధరాధరేంద్ర నందినీ కుచాగ్ర చిత్రపత్రక
ప్రకల్పనైక శిల్పిని త్రిలోచనే మతిర్మమ॥

8. నవీనమేఘమండలీ నిరుద్ధ దుర్ధర స్ఫుర
త్కుహూ నిశీథినీ తమః ప్రబంధ బంధ కంధరా।
కళానిదాన బంధుర శ్రియం జగద్ధురంధరః
నిలింప నిర్ఝరీ ధరస్త నోతు కృతి సింధురః॥

9. ప్రఫుల్ల నీలపంకజ ప్రపంచకాలిమప్రభా
విలంబి కంఠకంధ రుచి ప్రబంద కంధరం।
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం ముఖచ్ఛిదం
గజచ్ఛిదాంధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే॥

10. అగర్వ సర్వ మంగళా కళాకదంబ మంజరీ
రసప్రవాహ మాధురీ విజృంభణా మధువ్రతమ్।
స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధకాంతకం తమంత కాంతకం భజే॥

11. జయత్వదభ్రవిభ్రమ భ్రమద్భుజంగ నిఃశ్వస
ద్వినిర్గత్క్రమస్ఫురత్కరాళఫాల హవ్యవాట్
ధిమిద్ధిమి ధ్ధిమిధ్వన స్మృదంగ తుంగ మంగళ
ధ్వనిక్రమప్రవర్తిత ప్రచండ తాండవ శ్శివః॥

12. దృషద్విచిత్ర తల్పయో ర్భుజంగ మౌక్తిక స్రజో
ర్గరిష్టరత్నలోష్ఠయో స్సుహృద్విపక్షపక్షయోః।
తృణారవింత చక్షుషోః ప్రజామహీ మహేంద్రయో
స్సమం ప్రవర్త యన్మనః కదా సదాశివం భజే॥

13. కదానిలింప నిర్ఝరీ నికుంజకోటరే వస
న్విముక్త దుర్మతి స్సదా శిరఃస్థ మంజలిం వహ
న్విముక్త లోల లోచనో లలాటఫాల లగ్నక
శ్శివేతి మంత్ర ముచ్చర స్సదా సుఖీ భవా మ్యహమ్॥

14. ఇమం హి నిత్యమేవ యుక్తముత్త మోత్తమం స్తవం
పఠ స్స్మరన్ బ్రువన్నరో విశుద్ధిమేతి సంతతమ్।
హరే గురౌ సుభక్తి మాశుయాతి నాన్యథాగతిం
విమోహనం హిదేహినాం సుశంకరస్య చింతనమ్॥

15. పూజావసాన సమయే దశవక్త్ర గీతం
యశ్శంభు పూజనమిదం పఠతి ప్రదోషే।
తస్యస్థిరాం రథ గజేంద్రతురంగ యుక్తాం
లక్ష్మీం సదైవసుముఖీం ప్రదదాతి శంభుః॥

*ఇతి రావణాకృత శివతాండవ స్తోత్రం సంపూర్ణం*

# వీరభద్రస్వామి అష్టోత్తర శత నామావళి

ఓం సత్యాత్మనేన్నమః
ఓం శివభక్తరంజితాయ నమః
ఓం సర్వాభీష్టఫలప్రదాయన్నమః
ఓం శీఘ్ర ప్రతిస్పందన
గణయుక్తాయ నమః
ఓం భవబంధ హరణాయ నమః
ఓం సద్భక్త శరణాయ నమః
ఓం శాంభవ విభవాయ నమః
ఓం యోగనాయకాయ నమః
ఓం భోగదాయకాయ నమః
ఓం కరాళ హస్తాయ నమః
ఓం కార్తికేయానుజాయ నమః
ఓం శంభు పుత్రాయ నమః
ఓం రుద్రాంశ సంభూతాయ నమః
ఓం పరమేశ్వర జటాధరోద్భవాయ నమః
ఓం మహేశ్వర ప్రియాయ నమః
ఓం మహాకాళీవృతాయ నమః
ఓం మహామణిగణాలంకృతాయ నమః
ఓం దుష్ట సంహారిణే నమః
ఓం మహాధీరాయ నమః
ఓం దైత్యాంతకాయ నమః
ఓం పట్టిసాయుధాయ నమః
ఓం శూలకరాలంకృతాయ నమః
ఓం మహావీర ఖడ్గధారిణే నమః
ఓం శివద్వేష భంజనాయ నమః
ఓం సర్వలోకైక వీరాయ నమః
ఓం సంపూర్ణ కామాయ నమః
ఓం నిష్కామాయ నమః
ఓం సుదర్శనాయ నమః
ఓం అచలాయ నమః
ఓం చరాచరాయ నమః
ఓం జటినే నమః
ఓం ధంధంధం ధమరుధ్వని
ఘోషితాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం దక్షయజ్ఞ ధ్వంసకాయ నమః
ఓం నిరీశ్వర యాగ భంగాయ నమః
ఓం భద్రకాళీశ్వరాయ నమః
ఓం వరదాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం ఘోరాయ నమః
ఓం అఘోరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం భవోద్భవాయ నమః
ఓం జ్యేష్ఠాయ నమః
ఓం శ్రేష్ఠాయ నమః
ఓం భూతప్రేతాధినాథాయ నమః
ఓం వీర రసాయ నమః
ఓం భీమబలాయ నమః
ఓం ధక్షాధ్వరహరాయ నమః
ఓం వీర శిఖామణినే నమః
ఓం మహాబలాయ నమః
ఓం విజయాయ నమః
ఓం కాలజ్ఞాన పురుషాయ నమః
ఓం పిశాచగ్రహపీడా
పరిహారాయ నమః
ఓం క్షుద్రపీడా పరిహారాయ నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం తక్షణ ఫలిత ప్రసాదితాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
ఓం భూతనాథాయ నమః
ఓం రక్తవర్ణనేత్రాయ నమః
ఓం భక్తసులభాయ నమః
ఓం ఫాలాక్షప్రియాయ నమః
ఓం మహా భీషణాయ నమః
ఓం అగ్రహానుగ్రహ సంపన్నాయ నమః

ఓం దధీచి వర ప్రదాయ నమః
ఓం వ్యోమగాయ నమః
ఓం భద్రకాళీప్రియాయ నమః
ఓం పరమ కృపాజలనిధే నమః
ఓం శిష్టరక్షకాయ నమః
ఓం దుష్టశిక్షణాయ నమః
ఓం భద్రకృతే నమః
ఓం భారహృతే నమః
ఓం పశుపతయే నమః
ఓం శత్రుకృత అపచార నిర్మూలనే నమః
ఓం భద్రకాళేశ్వరాయ నమః
ఓం భుక్తి ముక్తి ప్రదాయినే నమః
ఓం కామఫల ప్రదాత్రే నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం అభయ ప్రదాయ నమః
ఓం శరభాయ నమః
ఓం దశ్శరభాయ నమః
ఓం అద్భుతతాండవాయ నమః
ఓం సర్వదోష నివృత్తయే నమః
ఓం మహాతేజాయ నమః
ఓం భస్మోద్ధూళిత విగ్రహాయ నమః
ఓం భాను వరప్రదాయ నమః
ఓం ఊర్ధ్వకేశాయ నమః
ఓం రుద్రావతారాయ నమః
ఓం విశ్వానాథయే నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం అకాల మృత్యు సంహర్తయే నమః
ఓం కాల మృత్యు భయంకారాయ నమః
ఓం సకలాగమ శోభితాయ నమః
ఓం యజ్ఞ పురుషాయ నమః
ఓం దీర్ఘ ఆయురారోగ్యదాయకాయ నమః
ఓం సౌభాగ్యదాయకాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం భద్రకాళీ మనోహరాయ నమః
ఓం సభాశిఖామణయే నమః
ఓం కుమారాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః
ఓం పరమాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం రవ్యాది గ్రహపీడా నివృత్తాయ నమః
ఓం సకల సౌఖ్యకరాయ నమః
ఓం సాధ్యాసాధ్యసమర్థాయై నమః
ఓం సకలాభీష్ట ప్రదాయ నమః

**శరభ శరభ దశ్శరభశ్శరభ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామినే నమః**
**అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్య భావేన**
**రక్ష రక్ష వీరభద్రా రక్ష రక్ష భద్రకాళీ**

# మహా మృత్యుంజయ స్తోత్రమ్

ఓం అస్య శ్రీమహామృత్యుంజయ స్తోత్రమహామంత్రస్య శ్రీ మార్కండేయ ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీమృత్యుంజయో దేవతా, గౌరీ శక్తిః మమ సర్వారిష్టసమస్త మృత్యుశాంత్యర్థే జపే వినియోగః

## ధ్యానమ్

చంద్రార్కాగ్ని విలోచనం స్మితముఖం – పద్మద్వయాంతః స్థితం।
ముద్రాపాశమృగాక్షసూత్రవిలస – త్పాణిం హిమాంశుప్రభమ్।
కోటీందుప్రభలవత్సుధాప్లుతతనుం – హారాదిభూషోజ్జ్వలమ్,

కాంతం విశ్వవిమోహనం పశుపతిం – మృత్యుంజయం భావయే. 1
ఓం రుద్రం పశుపతిం స్థాణుం – నీలకంఠ ముమాపతిమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 2
కాలకంఠం కలామూర్తిం – కాలాగ్నిం కాలనాశనమ్,
నీలకంఠం విరూపాక్షం – నిర్మలం నిలయప్రభుమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 3
వామదేవం మహాదేవం – లోకనాథం జగద్గురుం,
దేవదేవం జగన్నాథం – దేవేశం వృషభధ్వజమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 4
గంగాధరం మహాదేవం – సర్వాభరణ భూషితమ్,
అనాథపరమానందం – కైవల్యపదగామినం,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 5
స్వర్గాపవర్గ దాతారం – సృష్టిస్థితివినాశనమ్,
ఉత్పత్తిస్థితిసంహార – కర్తారం గురు మీశ్వరమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 6
మార్కండేయకృతం స్తోత్రం – యః పఠే చ్ఛివసంనిధౌ
తస్య మృత్యుభయం నాస్తి – నాగ్నిచోరభయం క్వచిత్.
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 7
శతావర్తం ప్రవర్తవ్యం – సంకటే కష్టనాశనమ్
శుచిర్భూత్వా పఠేత్ స్తోత్రం – సర్వసిద్ధి ప్రదాయకమ్.
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 8
మృత్యుంజయ మహాదేవ – త్రాహి మాం శరణాగతం
జన్మమృత్యుజరారోగైః – పీడితం కర్మబంధనైః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 9
తావత స్త్వద్గత ప్రాణః – త్వచ్చిత్తోఽహం సదామృడ,
ఇతి విజ్ఞాప్య దేవేశం – త్ర్యంబకాఖ్యం మనుం జపేత్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 10
నమ శ్శివాయ సాంబాయ – హరయే పరమాత్మనే
ప్రణతక్లేశనాశాయ – యోగినాం పతయే నమః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 11
ఇతి మృత్యుంజయ స్తోత్రమ్.

**గమనిక :** ఈ పంచాంగం ప్రారంభంలో వున్నటువంటి దైవప్రార్థనలు, స్తోత్రాలు, కవచములు, మహర్షులు, మహానుభావులు లిఖించినవి. నేను వ్రాసినవి కావు. మీ సౌకర్యార్థం పొందుపర్చాను. కొందరు అమాయకులు నేను లిఖించినవని పొరపడుతున్నారు. కనుక ఈ వివరణ ఇవ్వడం జరిగింది.

**వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. 8466932223/4/5**


## 2014 ములుగువారి రాశిఫలాలు

**ఉత్తరాఖండ్, ఉత్తరాంచల్‌లో భీభత్స భయానక వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు, ఎవరు ఊహించనటువంటి విషయాన్ని ముందే చెప్పడంజరిగింది**



వార్త

## విలయాన్ని ముందే చెప్పిన 'వార్త'పంచాంగం 45వ పేజీ 17వ లైన్‌లో రాశారు.



**చిక్కడపల్లి (హైదరాబాద్) జూన్ 21 ప్రభాతవార్త :** ఉత్తరాఖండ్, ఉత్తరాంచల్‌లో భీభత్స భయానక వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు అనే విషయాన్ని ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక 'వార్త' పంచాంగంలో ముందే పేర్కొనడం జరిగిందని పంచాంగకర్త ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి వెల్లడించారు.

ప్రపంచంలో ఎవ్వరూ ఊహించని సంఘటన ప్రకృతి విలయతాండవానికి వేలాదిమంది ఈ సంఘటనలో బాధితులయ్యారని, భగవత్ సంకల్పాన్ని మానవుడు ఎన్నడూ ఊహించలేడని మరోసారి రుజువైందన్నారు. వార్త పంచాంగంలో 45వ పేజీలో 17వ లైన్‌లో రాయడం జరిగిందన్నారు. ఉత్తర భారతదేశంలో సంభవించిన దురదృష్ట ఘటన మానవత్వం ఉన్నవారెవ్వరూ మరచిపోరన్నారు. జ్యోతిషం నమ్మకం కాదు-శాస్త్రమన్నారు. తాను పంచాంగంలో పేర్కొన్న విధంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటారని మొదలే రాయడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమైనవని, ఈ జోస్యం నిజం కాకుండా ఉంటే బాగుండేదని ములుగు రామలింగేశ్వర వరప్రసాద్ సిద్ధాంతి ఆవేదన వ్యక్తం చేశారు.

ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

## ముందే చెప్పారు

**శ్రీ కాళహస్తి న్యూస్‌టుడే జూన్ 21 :** ఉత్తరాఖండ్‌లో భయానక వాతావరణం ఏర్పడుతుందని, ప్రకృతి వైపరీత్యాల కారణంగా భీభత్సం సంభవిస్తుందని ప్రముఖ సిద్ధాంతి ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి ముందే చెప్పారు. ముక్కంటి ఆలయంలో ఉగాది సందర్భంగా ఆయన పంచాంగ శ్రవణం చేస్తూ.. ఉత్తరాఖండ్, ఉత్తరాంచల్ రాష్ట్రాల్లో భయానక వాతావరణం ఏర్పడుతుందని, ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటాయని తెలియజేశారు.